## క్లుప్తంగా

### వాటర్ కూలర్ వితరణ



కలెక్టర్‌కు అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

**రాయచోటి :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతతో కలెక్టరేట్ కార్యాలయం సముదాయానికి 4 వాటర్‌కూలర్‌లను వితరణ చేయడం సంతోషదాయకని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా కలెక్టర్ సమక్షంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో సామాన్య ప్రజలకు, సందర్శకులకు సేఫ్ వాటర్ డిస్పెన్సర్లను విరాళంగా అందజేశారు. బ్యాంకును కలెక్టర్ అభినందించారు. తెలిపారు. బ్యాంక్ రీజనల్ హెడ్ బి.భాస్కర్, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, మేనేజర్ వీరేశ్, ప్రసాద్, భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆర్‌బీకే ఆకస్మిక తనిఖీ



సిబ్బందితో మాట్లాడుతున్న డీఏఓ చంద్రనాయక్

**రామాపురం :** మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని అన్నమయ్య జిల్లా అగ్రికల్చర్ అధికారి చంద్ర నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలోని రైతులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి, రైతులకు సంబంధించిన పలు అంశాలపై ఆర్‌బీకే సిబ్బందితో చర్చించారు. ముఖ్యంగా ఈకేవైసీకి సంబంధించిన అంశాలపై రైతులకు అందించే యంత్ర సేవ పరికరాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించి, కౌలు రైతులకు సంబంధించిన గుర్తింపు కార్డులను మంజూరు చేయడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. ఆర్‌బీకేకు వచ్చిన రైతులకు ఏ సమస్య లేకుండా వారికి తగిన సలహాలు, సూచనలు అందించి తోడ్పడాలని కోరారు.

### పల్లకీలో ఊరేగిన వీరభద్రుడు



పల్లకీలో ఊరేగుతున్న వీరభద్రుడు

**రాయచోటి టౌన్ :** భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి పల్లకీలో ఊరేగారు. సోమవారం రాత్రి మూలవిరాట్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు అభిషేకాలు, పూజలు చేసి అలంకరించి పల్లకీలో ఉంచి ఆలయ మాడ వీధులలో ఊరేగించారు.

### ఆలయానికి విరాళం

**ఓబులవారిపల్లె :** ఆలయాల అభివృద్ధికి సహకారం ఎప్పుడూ ఉంటుందని ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. సోమవారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనగలూరు మండలం కట్టావారిపల్లె అరుంధతివాడ గ్రామంలోని మాతమ్మ గుడికి రూ.లక్ష విరాళాన్ని ఆయన అందజేశారు. ముక్కా సాయివికాష్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వ్యవసాయ పనిముట్ల చోరీ

**గాలివీడు :** మండలంలోని పలు గ్రామాల్లో రైతుల వద్ద ఉన్న స్ప్రింక్లర్లు, పైపులను గుర్తుతెలియని వ్యక్తులు తరచూ చోరీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి తెచ్చుకున్న పనిముట్లు దొంగిలిస్తుండటంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేదన్నారు. ఇప్పటికైన పోలీసులు స్పందించి ఇటువంటి సంఘటనలు జరుగకుండా రాత్రి సమయంలో గస్తీ చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

### నేడు దళవాయిపల్లిలో గడప గడపకు కార్యక్రమం

**పుల్లంపేట :** మండల పరిధిలోని దళవాయిపల్లి గ్రామంలో నేడు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ రఘురాం తెలియజేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు.

### కళాశాలకు కుర్చీల వితరణ

**రాయచోటి అర్బన్ :** స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు కుర్చీలను వితరణ చేశారు. పట్టణానికి చెందిన వాసు బోర్‌వెల్స్ యజమాని కీ.శే. వాసుదేవరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన కుమారుడు శివశంకర్‌రెడ్డి ఆర్థిక సౌజన్యంతో కొనుగోలు చేసిన 10 కుర్చీలను క్లబ్ సభ్యులు కళాశాల ప్రిన్సిపాల్ హైదర్‌అలీకి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ దాత శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శివారెడ్డి, హరీష్‌చంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

### బ్రిడ్జి పనుల పరిశీలన

**రైల్వేకోడూరు :** పట్టణంలోని రెడ్డివారిపల్లెకు పోయే రహదారి వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం జిల్లా టూరిజం డైరెక్టర్ గుంటిమడుగు సుధాకర్‌రాజు పరిశీలించారు. గునిశెట్టి రమేష్, దామర్ల సిద్దయ్య, అధికారులు పాల్గొన్నారు.

# ‘జగనన్న సురక్ష’తో సమస్యల పరిష్కారం

- పథకాల అందజేతలో నిజాయితీ, నిష్పక్షపాతంగా వ్యవహరించాం
- సచివాలయం, ఆర్బీకేలను ప్రారంభించిన రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



సంక్షేమ బావుటాను అందిస్తున్న ఎమ్మెల్యే మేడా

**సిద్దవటం :** జగనన్న సురక్ష ద్వారా వంద శాతం ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని మాధవరం–2 గ్రామ సచివాలయ పరిధిలోని బంగారుపేటలో సోమవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు, నిజాయితీగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించారన్నారు. అంతేగాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర గృహనిర్మాణాల శాఖ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ప్రధాన కార్యదర్శి వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, ఎంపీటీసీలు శివయ్య, లక్ష్మీరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్‌లు జానకిరామయ్య, మేరువ బాలాజీ, చేపూరి ఓబయ్య, ఈశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, గాలి ఓబులయ్య, కెవి.సుబ్బయ్య, గోపాలస్వామి, నరసింహారెడ్డి, తుర్రా ప్రతాప్, రావుల సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, శోభన్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులరెడ్డి, మండల అధికారులు ఎంపీడీఓ, తహసీల్దారు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం**

గాంధీ కళలుగన్న గ్రామ స్వరాజ్యం సచివాలయ వ్యవస్థతోనే సాధ్యమవుతోందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని మాధవరం – 1, మాధవరం – 2 సచివాలయాల నూతన భవనాలను, రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనను ప్రజలకు చేరువ చేయడం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. అలాగే రైతన్నల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పనులు సకాలంలో పూర్తి చేయండి

- అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



డివైడర్ల సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు :** మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం సాయంత్రం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానికులతో మాట్లాడి నాణ్యతపై ఆరా తీశారు. ముందుగా శాంతినగర్ నుంచి ఎర్రచందనం పార్కుకు వెళ్లేందుకు బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. అలాగే మైసూరువారిపల్లె గ్రామ ప్రజలకు నూతన గృహాల నిర్మాణానికి స్థలాన్ని, సిద్దేశ్వర థియేటర్ సమీపాన రైల్వేకోడూరు పట్టణ ప్రాంత వాసులకు అహ్లాదకర వాతావారణంలో నిర్మిస్తున్న పార్కును, పట్టణంలో డివైడర్ల సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. సకాలంలో నిర్ణీత సమయంలో త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కొద్దిరోజులలోనే రైల్వేకోడూరు నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న పనులన్నింటిని పూర్తిచేసి జిల్లాలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, తహసీల్దారు రామ్మోహన్, పీఆర్ డీఈ బాల నరసింహులు, ఎఫ్ ఆర్‌ఓ రఘునాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సిహెచ్.రమేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ఏఐటీఎస్ విద్యార్థుల ప్రతిభ

**రాజంపేట :** నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నికల్ ఎన్‌హ్యాన్స్ అండ్ లర్నింగ్ పరీక్షలో ఐఐటీ, ఎన్ఐటీ యూనివర్సిటీలతో పోటీపడి 33వ స్థానం సొంతం చేసుకుందని అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 63 మంది టాపర్స్‌గా నిలిచారన్నారు. ముగ్గురు గోల్డ్, సిల్వర్ 202, 726 మంది ఎలైట్ సాధించారన్నారు. అనంతరం ఎన్‌పీటీఎల్ పరీక్షలలో ప్రతిభ చాటిన విద్యార్థులను వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి అభినందించారు. ఈనెల 24న జరిగిన వర్క్‌షాపులో 33వ ర్యాంకు వచ్చినందుకు ఎన్‌పీటీఎల్ కో–ఆర్డినేటర్ నంద్యాల కిషోర్‌కుమార్ అవార్డు అందుకున్నారు.

## డ్రగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

**ఒంటిమిట్ట :** యువత జీవితాలు డ్రగ్స్‌తో నాశనం చేసుకోవద్దని జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ అన్నారు. సోమవారం యాంటి డ్రగ్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కొండమాచుపల్లె గ్రామంలోని ఎస్‌బీఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జయలక్ష్మి ఆధ్వర్యంలో ఆయన విద్యార్థులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎస్ఐ మధుసూదన్ రావు, ఏఎస్ఐ శివకుమార్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వసతి గృహం తనిఖీ**

**సిద్దవటం :** పార్వతీపురంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని సోమవారం సాయంత్రం సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసకళ్యాణ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మెనూకు సంబంధించి భోజనాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వసతి గృహంలోని వంటలు నాణ్యతగా ఉన్నాయన్నారు. విద్యార్థులు, చదువులతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్నీ వసతులు సమకూరుస్తోందన్నారు. ఉపాధ్యాయుల పాఠ్యాంశాలను అందరూ విని భవిష్యత్తులో రాణించాలన్నారు. వార్డెన్‌లకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, ఎంఈఓ శంకరయ్య, ఎస్‌పీబీవీడీ సభా హైస్కూల్ కరస్పాండెంటు మధుసూదన్, హాస్టల్ వార్డెన్‌లు నాయక్, యాకోబ్, క్రిష్ణవేణి సిద్దవటం కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో అపారమైన అవకాశాలు



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**సంబేపల్లె :** క్రీడా రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు రాణించాలని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోటకట్ల పంచాయతీ వంగిమళ్ళవాండ్లపల్లె సమీపంలోని క్రీడా మైదానంలో గ్రామ సర్పంచ్ రాధికమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేశారు. కాగా టోర్నమెంట్‌లో విజేతకు రూ.30,000, రన్నరప్‌కు రూ.20,000 బహుమతులను అందజేయనున్నారు. నాయకులు అమరనాథ్‌రెడ్డి, వైఎస్ సర్పంచ్ సుదీర్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ వడ్డివెంకటరమణారెడ్డి, వాసుదేవరెడ్డి, ఆర్గనైజర్స్‌లు ఆనంద్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నంద, రామచంద్ర, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్, కల్యాన్, శివ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోండి



బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్

**రాయచోటి అర్బన్ :** విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా సులువుగా ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారని ఎస్ఈబీ డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ డేను పురస్కరించుకుని సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించారు. విజేతలకు డీఎస్పీ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్, ఎస్ఈబీ ఎస్ఐ థమస్, సాయి ఇంజనీరింగ్ కళాశాల ఏడీ సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ బాలాజీతోపాటు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి స్థలాలకు రక్షణ కల్పించండి

**ఓబులవారిపల్లె :** ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని పేదల ఇంటి పట్టాలకు రక్షణ కల్పించాలని సోమవారం సీపీఐ మండల ప్రజల తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబరు. 369లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పేదలకు ఇంటిపట్టాలు అందజేశారని, అందులో ప్రస్తుతం పేదలు ఇల్లు నిర్మించుకున్నారని, అయితే సంబంధిత సర్వే నెంబరులో సంబంధిత భూమి మాకు సంబంధించిందని కొందరు అక్రమాలకు పాల్పడటంతో పట్టాను పొందిన నిరుపేదలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. సంబంధిత అధికారులు సర్వే నెంబరులో భూములను పరిశీలించి తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ పుల్లారెడ్డికి వినతిపత్రం అందించారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ సంబంధిత సర్వేనెంబరులోని భూమిని పరిశీలించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

## రక్తదానం చేయడం ఆరోగ్యకరం

**రాయచోటి అర్బన్ :** రక్తదానం చేయడం అందరి ఆరోగ్యానికి మంచిదని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ శైలజ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ ఫ్లెక్సీ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేసిన వ్యక్తిలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అయ్యి రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. శిబిరంలో సేకరించిన 23 యూనిట్ల రక్తాన్ని సీఐటీయూ నేతలు దీప బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. సి.హెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు, సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నారాయణరెడ్డి, ఫయాజ్, బసిరెడ్డి, టి.ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**ఒంటిమిట్ట :** ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పెన్నపేరూరు ప్రాథమికోన్నత పాఠశాల సహచర ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు త్రివిక్రమ్ రెడ్డి, పీజీటీగా పదోన్నతిపై ఒంటిమిట్ట పాఠశాలకు వెళ్లిన గ్రేస్ ప్రమీల, గణిత ఉపాధ్యాయురాలు వాసంతిని సన్మానించారు. ఉపాధ్యాయులు మహబూబ్ ఖాన్, రెడ్డయ్య, పాలెం మహేష్ బాబు, షీలా, మంజుల, సుజన, అనురాధ, శివరామ కృష్ణరాజు పాల్గొన్నారు.

### క్రీడల్లోనూ ప్రోత్సహించాలి



విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు

**రాయచోటి టౌన్ :** విద్యార్థులను తల్లిదండ్రులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్ రావు అన్నారు. రాయచోటి పట్టణంలోని సింగర బ్రదర్స్ తైక్వాండో అకాడమీకి చెందిన 9 మంది విద్యార్థులు తైక్వాండోలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీలు ఆదివారం అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఇందులో తైక్వాండో అకాడమీకి చెందిన రెడ్డెయ్య, సాయి కీర్తిక్, భాను, రెడ్డిమల్లేష్, ఉజ్వల్ బంగారు పతకాలు, మహమ్మద్ రయాన్, గౌతమ్‌రెడ్డి, ఆజాన్, జ్ఞానేంద్ర రజత పతకాలు సాధించారు. వీరిని సోమవారం తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఆదరించండి.. అండగా నిలవండి

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



టీ దుకాణం వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి అర్బన్ :** అభివృద్ధి, సంక్షేమమే రెండుకళ్లుగా, ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా జగనన్న పరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 28, 29వార్డులలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. భట్టువీధి, పెద్ద మదరసావీధి, కంసలవీధి, ట్రంకురోడ్డు, బస్టాండు రోడ్డులలో ఆయన గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని, అండగా నిలవాలంటూ కోరారు.

**జిల్లా కేంద్రం ఏర్పాటుపై హర్షాతిరేకాలు**

రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషిని పలువురు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం కావడంతో రాయచోటి అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందన్నారు. జిల్లా కేంద్రం సాధనలో ఎమ్మెల్యే కృషి, పట్టుదల అమోఘం అంటూ అభినందనలు తెలియజేశారు.

**పథకాలు బాగున్నాయి.. సక్రమంగా అందుతున్నాయి**

ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్రీకాంత్‌రెడ్డి స్థానికుల వద్ద ఆరా తీయగా పథకాలు సక్రమంగా అందుతున్నాయని మహిళలు, లబ్ధిదారులు శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు. ఏ ఒక్కరి సిఫారసు లేకుండా పథకాలు అర్హులందరికి వస్తున్నాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనే సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ప్రభుత్వమే మళ్ళీమళ్ళీ అధికారంలోకి రావాలంటూ కోరుకుంటున్నామంటూ ఆయా వీధుల ప్రజలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, కౌన్సిలర్ జబీన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు అన్నా సలీం, సాదక్‌అలీ, హబీబుల్లాఖాన్, బేపారి మహమ్మద్‌ఖాన్, కొలిమి చాన్‌బాషా, ఆసిఫ్‌అలీకాన్, గౌస్‌ఖాన్, షబ్బీర్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, సుగవాసి ఈశ్వర్, బుజ్జిబాబు, విజయభాస్కర్, పల్లారమేష్, అన్నయ్య, రియాజ్, జానం రవీంద్ర, కో–ఆప్షన్ సభ్యుడు అయ్యవారిరెడ్డి, హజ్రత్ ఖాదర్‌వలీ, మాజీ కో–ఆప్షన్ జాఫర్‌అలీఖాన్, ఆనందరెడ్డి, సెల్ పాయింట్ మస్తాన్, సుప్రీం పైప్స్ ఫైజుల్, కొత్తపల్లె ఇంతియాజ్, విక్కీ దేవేంద్ర, మొగల్ నాదర్, మూసా, నేలపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

### పలకలు, ప్లేట్లు పంపిణీ

**పెనగలూరు :** మండలంలోని నల్లపరెడ్డిపల్లి దళితవాడ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పలకలు, ప్లేట్లు, గ్లాసులు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. రాజంపేటకు చెందిన వాసవీ సహృదయ సేవా ట్రస్టు తరపున వస్తువులను అధ్యక్షుడు శరత్ బాబు ఆధ్వర్యంలో అందజేశారు.

### బస్‌షెల్టర్‌కు నిధుల మంజూరు

**రైల్వేకోడూరు :** వైకోట వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రామయ్యపాళెం ఎస్టీకాలనీలో గడపగడపకు కార్యక్రమంలో గ్రామస్తులు వైకోట రోడ్డు దగ్గర బస్‌షెల్టర్ కావాలని కోరగా, స్పందించిన ఎమ్మెల్యే కొరముట్ల ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ.3లక్షలను కేటాయించేలా చేశారు. సోమవారం ఉదయం నీటి సంఘం అధ్యక్షుడు పంజం వేణుగోపాల్‌రెడ్డి, జెట్పీటీసీ రత్నమ్మలు కలిసి బస్‌షెల్టర్ కోసం స్థల పరిశీలన చేశారు.

### విద్యార్థులకు అభినందనలు

**చిట్వేలి :** పదిరోజులపాటు ఎన్‌సీసీ శిక్షణను పూర్తి చేసుకున్న విద్యార్థులను ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏబీఎస్ ప్రసాద్, ఎన్‌సీసీ అధికారి పసుపుల రాజశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కడప ఎన్‌సీసీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన శిక్షణలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రాథమిక పాఠశాల తనిఖీ

**చిన్నమండెం :** మండల పరిధిలోని కురవపల్లె ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం డిప్యూటీ డీఈఓ వరలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో పిల్లల హాజరు శాతం తక్కువ ఉండటంపై హెడ్ టీచర్ శ్రీధర్‌రెడ్డిపై మండిపడ్డారు. అలాగే అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లల హాజరు తక్కువగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని సూచించారు.

## ఆక్రమణలు తొలగించండి.. రోడ్డు వేయండి

**పుల్లంపేట :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2005లో పుల్లంపేట బైపాస్ నుంచి చిట్వేలికి తారురోడ్డు మంజూరు చేశారు. అప్పటి అధికారులు నిర్లక్ష్య కారణంగా అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం మండలంలో జనాభా పెరగడంతోపాటు వాహనాల సంఖ్య కూడా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ విషయమై మండల ప్రజలు ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుంచి రోడ్డు వేసేందుకు అనుమతి లభించింది. ఆర్అండ్‌బీ అధికారులు సర్వేనెంబరు. 292లో బహుళ అంతస్తులు నిర్మించారని ఆర్అండ్‌బీ అధికారులు రెవెన్యూ అధికారులకు తెలిపారు. దీంతో రెవెన్యూ అధికారులు రెండు పర్యాయాలు వారికి నోటీసులు జారీ చేశారు. 274, 276 సర్వే నెంబర్లపై స్టేలు తెచ్చుకొని కొంతమంది మండల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, వెంటనే ఆక్రమణలు కూల్చివేసి చిట్వేలి రోడ్డు నిర్మించాలని లేకుంటే ధర్నాలు చేస్తామని మండల వాసులు తెలిపారు. కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, బోగా పార్థసారథి, శ్రీరాములు, సుబ్బారెడ్డి, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌యూబీ నిర్మాణానికి నీళ్లు



నిర్మాణంలో ఉన్న ఆర్‌యూబీలో చేరిన నీళ్లు

**నందలూరు(రాజంపేట) :** నందలూరు – పొటూరు రైల్వేగేటు (డీఎంసీరోడ్డు)లో ఉన్న పాత ఆర్‌యూబీలోకి సోమవారం నీళ్లు చేరాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కాగా రూ.6కోట్లకు పైగా రైల్వే ప్రాంగణంలో ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టారు. ఫలితంగా పెద్దఎత్తున ఊట చేరుకుంది. ఈ నీటిని బయటికి మోటార్లు పెట్టి గేటు సమీపంలోని కాలువల్లోకి వదిలారు. దీంతో ఆర్‌యూబీలో ఆ ఊట నీరు ప్రవేశించింది. పైగా పాత ఆర్‌యూబీ వద్ద ఎటువంటి వర్షాలు లేకపోయినా నీరు చేరడంతో సంబంధిత కాంట్రాక్టు సంస్థ, తమ సిబ్బందితో చర్చించారు. పైకప్పు లేకుండా ఆర్‌యూబీ నిర్మాణం తగదని కచ్చితంగా పైకప్పు నిర్మించేలా గుంతకల్ అధికారులు ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

## శివాలయంలో భక్తులకు అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న సీఐ, ఎస్ఐ

**ఒంటిమిట్ట :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట చెరువు కట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయానికి వచ్చిన భక్తులకు సంగటి రూపంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రావు, పాత్రికేయులు కిరణ్ కుమార్, ముస్తఫా, ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య పాల్గొన్నారు.

# అర్హులను గుర్తించడమే జగనన్న సురక్ష లక్ష్యం



ఓబులవారిపల్లె: పెద్దఓరంపాడులో సర్వే నిర్వహిస్తున్న నాయకులు, అధికారులు

**గాలివీడు :** ప్రభుత్వ పథకాలు అందని అర్హులను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మోహిద్దీన్(ఎస్‌కే), జేసీఎస్ అధికారి దివాకర్ నాయక్‌లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో జగనన్న సురక్ష పథకంపై మండలంలోని మూడు సచివాలయాల కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**రామాపురం :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గడికోట జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 1వ తేదీ నుంచి జరగబోయే జగనన్న సురక్ష అంశంపై మండలంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు అందరూ కలిసి కట్టుగా పని చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**నందలూరు(రాజంపేట) :** జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పిలుపు మేరకు నాగిరెడ్డిపల్లె సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష విజయవంతం కావాలంటే సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క పేదవాడు లబ్ధిపొందాలన్నారు.

**రైల్వేకోడూరు :** గ్రామాలలో ఇంకా ఎవరికైనా పథకాలు, ప్రభుత్వ సేవలు అందకుండా ఉండి ఉంటే వాటి పరిష్కారం కోసమే జగనన్న సురక్ష పథకం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని నీటి సంఘం అధ్యక్షుడు పంజం వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అనంతరాజుపేట2 సచివాలయ పరిదిలోని రామయ్యపాళెం ఎస్టీ కాలనీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

**పెనగలూరు :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ వరప్రసాద్, తహశీల్దార్ శ్రీధర్ రావులు అన్నారు. సోమవారం కట్టావారిపల్లి, ఈటమాపురం సచివాలయ సిబ్బందితో జగన్న సురక్షపై ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందితో పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

**ఓబులవారిపల్లె :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దఓరంపాడు పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఇంటింటి సర్వేను ఎంపీడీఓ విజయారావు, నాయకులతో కలిసి నిర్వహించారు. అనంతరం వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో కలిసి పెద్దఓరంపాడు సచివాలయ పరిధిలో ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు.